**విలేఖరులు కావలెను**

ప‌త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 263 | గురువారం, ఏప్రిల్ 24, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం

# పీసీసీ ప్రక్షాళనకు రోడ్‌మ్యాప్

- రాష్ట్ర కార్యవర్గం నుంచి గ్రామ స్థాయి వరకు మార్పులు
- పదేళ్లకుపైగా పార్టీకి సేవ చేసినవారికే చాన్స్
- జిల్లాకు ఇద్దరు చొప్పున పరిశీలకులు
- రాష్ట్రస్థాయి పరిశీలకుల సమావేశంలో నిర్ణయం
- సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వారిపై వెంటనే వేటు
- గ్రామ, బ్లాక్ స్థాయి పదవుల్లో యువతకు ప్రాధాన్యం

హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పూర్తి స్థాయిలో ప్రక్షాళన కానుంది. రాష్ట్ర కార్యవర్గం నుంచి జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిల్లోని అన్ని పార్టీ పదవుల్లో కొత్త వారిని నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకోసం మూడు దశల్లో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయసేకరణ ద్వారా సంస్థాగత నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించింది. పార్టీ పదవుల నియామకంలో కొన్ని షరతులను కూడా ఖరారు చేసింది. 65 ఏళ్లు దాటినవారికి బ్లాక్, మండల, గ్రామ స్థాయి అధ్యక్ష పదవులు ఇవ్వరాదని, ఆ పదవుల్లో యువకులను నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పార్టీ పరిశీలకుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 35 జిల్లా యూనిట్లు ఉన్నాయి. ప్రతి జిల్లాకు ఇద్దరు చొప్పున 70 మందిని

(మిగతా 2వ పేజీలో)





### ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి భౌతికకాయానికి

# నివాళులర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

- జమ్మూకశ్మీర్ లో ఉగ్రదాడి
- ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి
- విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన రాష్ట్రానికి చెందిన వెలమలపాటి చంద్రమౌళి భౌతికకాయానికి విశాఖపట్నంలో నివాళు లర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదుల దాడిని అనాగరిక చర్యగా అభివర్ణించిన సీఎం, మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలోని చంద్రమౌళి నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ ఉగ్రదాడి అత్యంత హేయమైనదని, దీనిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని, ఇలాంటి ఉగ్రవాద చర్యలు భారతదేశాన్ని ఏమీ చేయలేవని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నిర్మూలించి, అభివృద్ధి వైపు నడిపిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే ఇలాంటి ప్రయత్నాలను ఉపేక్షించరాదని అన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన ఆయన, ఇరు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశమంతా ఐక్యంగా నిలబడి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

(మిగతా 2వ పేజీలో)

### పహల్గాం దాడి ఎఫెక్ట్..

# పాకిస్థాన్‌పై భారత్ సంచలన నిర్ణయాలివే!

- ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం
- పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత ప్రభుత్వం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం
- భారత్ లోని పాక్ టూరిస్టులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశం



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి ఘటనలో "బాహ్య శక్తుల హస్తం" ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు కీలక చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం, అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేయడం వంటి ప్రధాన నిర్ణయాలున్నాయి. భారత్ తీసుకున్న అత్యంత కీలకమైన చర్యల్లో 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిరవధికంగా

(మిగతా 2వ పేజీలో)



### ఎమ్మెల్సీ ఎన్నికలు..

# ఓటింగ్‌కు బీఆర్ఎస్ దూరం

హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 78.57 శాతం పోలింగ్ నమోదైంది. 88 ఓట్లు పోలయ్యాయి. 66 కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ మినహా బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు పోలింగ్‌లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ నిర్వహించనున్నారు ఉదయం 10 గంటల వరకు 50 శాతం ఓట్లు నమోదు అవ్వగా, 45 మంది కార్పొరేటర్లు ఓటు వినియోగించుకున్నారు. ఎక్స్ అఫీషియో హెూదాలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ AVN రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ కార్పొరేటర్లు

(మిగతా 2వ పేజీలో)

### 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా

# కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

- పహల్గామ్ పర్యాటకుల హత్యలపై కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు, బంద్
- సివిల్ సొసైటీ, వ్యాపారులు, ఉద్యోగులతో సహా అన్ని వర్గాల భాగస్వామ్యం
- పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన




జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయ బుధవారం నాడు నిరసనలతో అట్టుడికింది. ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ లోయ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ పాటించారు. గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ఈ రక్తపాతాన్ని తీవ్రంగా ఖండించారు. పౌర సమాజ సభ్యులు, వ్యాపార సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సాధారణ పౌరులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి హింసాత్మక చర్యలను ఏమాత్రం సహించరాదని

(మిగతా 2వ పేజీలో)

# కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం పీసీసీ ప్రక్షాళనకు రోడ్‌మ్యాప్



పార్టీ పరిశీలకులుగా నియమించారు. వీరు ఈ నెల 25 నుంచి 30వ తేదీవరకు ఆయా జిల్లాల్లో జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. బ్లాక్, మండల అధ్యక్ష పదవుల కోసం పేర్లను పీసీసీ ఇచ్చిన ఫార్మాట్‌లో సేకరించాలి. జిల్లా అధ్యక్ష పదవుల కోసం 5, బ్లాక్ అధ్యక్షుల కోసం 3, మండల అధ్యక్షుల కోసం 5 పేర్లను ప్రతిపాదించాల్సి ఉంటుంది. మే 3 నుంచి 10 వరకు మరోమారు సమావేశం నిర్వహించి సంవిధాన్ బచావో సభలను నిర్వహించాలి. మే 4 నుంచి 10 వరకు ఆయా జిల్లాల్లో అసెంబ్లీ/బ్లాక్ స్థాయి నేతల సమావేశం నిర్వహించాలి. బ్లాక్, మండల కమిటీల ఆఫీస్ బేరర్లు, కార్యవర్గం పేర్లను సేకరించాల్సి ఉంటుంది. మే 13 నుంచి 20 వరకు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీల కోసం పేర్లను సేకరించాలి. గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా ఐదు పేర్లను తీసుకోవాల్సి ఉంటుంది. మూడు దశల సమావేశాల అనంతరం బ్లాక్, మండల, గ్రామ స్థాయి కమిటీల ప్రతిపాదనలతో కూడిన నివేదికను పీసీసీకి సమర్పించాలి. ఈ కమిటీల్లో ఖచ్చితంగా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పదేళ్ల కంటే ఎక్కువ కాలం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఎవరికి ఏ పదవి ఎందుకు ఇవ్వాలనే అంశాలను కూడా నివేదికలో పేర్కొనాలని ఆమె ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో గుజరాత్ పీసీసీ విధానాన్ని మోడల్‌గా తీసుకోవాల సూచించారు. పరిశీలకుల హోదాలో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేసే బాధ్యతలు చాలా కీలకమైనవని, ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు.

**లేటుగా వచ్చినవారు ఇంటికే..**

పరిశీలకుల సమావేశానికి ఆలస్యంగా వచ్చినవారిని బాధ్యతల నుంచి తొలగించాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి కొందరు పరిశీలకులు అరగంట ఆలస్యంగా వచ్చారు. మరికొందరు రాలేదు. మొత్తం 70 మంది రావాల్సి ఉండగా, 58 మంది హాజరయ్యారు. దీంతో ఆలస్యంగా వచ్చిన వారు, సమావేశానికి రాని వారిని మీనాక్షి ఆదేశాల మేరకు పరిశీలకుల బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్టు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశంలోనే ప్రకటించారు. పరిశీలకులుగా ఆరుగురు మాత్రమే మహిళలను నియమించడంతో ఇంకా మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని మీనాక్షి సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, విష్ణునాథ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# కర్శ్మీర్ పర్యాటక రంగానికి కోలుకోలేని దెబ్బ

## కర్శ్మీర్‌లో 80 శాతం రిజర్వేషన్లు రద్దు
## ఢిల్లీలో రద్దయిన 90 శాతం రిజర్వేషన్లు



శ్రీనగర్/న్యూఢిల్లీ: పహల్గాంలో ఉగ్రవాదుల దాడి.. జమ్మూకర్మీ ర్ పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జమ్మూకశ్మీర్ పర్యటనకు ప్లాన్ చేసుకున్నవారంతా ఇప్పుడు రిజర్వేషన్లు రద్దు చేసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లోని ట్రావెల్ ఏజెన్సీల్లో దాదాపు 90శాతం రిజర్వేషన్లు రద్దయ్యాయి. గతంలో కర్మీర్‌లో ఉగ్రదాడులు జరిగాయి. కానీ ఈ దాడుల్లో ఇంతకు ముందెన్నడూ పర్యాటకులను గుర్తించి చంపలేదు. పహల్గాం సంఘటన తర్వాత మాత్రం మొత్తం పర్యాటక పరిశ్రమ, భాగస్వాములందరినీ ప్రభావితం చేసింది. కర్మీర్‌లో దాదాపు 80శాతం రిజర్వేషన్స్ రద్దయ్యాయి. జమ్మూకర్మీర్‌కు దాదాపు 90 శాతం బుకింగ్‌లను పర్యాటకులు రద్దు చేసుకున్నట్లు ఢిల్లీలోని పలు ట్రావెల్ ఏజెన్సీలు తెలిపాయి. వచ్చే నెలలో కర్మీర్‌లో పర్యటించడానికి రిజర్వేషన్లు చేసుకున్నారని, ఇప్పుడు ఇప్పుడు రద్దు చేయాలని కోరుతున్నారని వెల్లడించాయి. కర్మీర్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుల్మార్గ్, హజన్ వ్యాలీ, తులిప్ గార్డెన్స్ ఎక్కువగా బుక్ అయ్యాయని, ఇప్పుడు అవన్నీ రద్దయ్యాయని తెలిపారు. అక్కడకు వెళ్లి ప్రాణాలను పణంగా పెట్టబోమని, రిఫండ్ చేయాలని కోరుతున్నారని ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే కొంతమంది పర్యాటకులు కర్మీర్‌కు బదులుగా వేరే ప్రాంతాలకు మార్చుకుంటున్నారని ఢిల్లీలోని ట్రావెల్ ఏజెన్సీలు నివేదించాయి. "కొన్ని కుటుంబాలు బస్సు, విమాన టిక్కెట్ల నుంచి హోటళ్ల వరకు అన్నీ ముందుగానే బుక్ చేసుకున్నారు. అయితే ఉగ్రదాడి వార్త తెలిసిన మరుక్షణం నంచే రద్దు చేయాలని మాకు కాల్స్ రావడం ప్రారంభించాయి"అని ఓ ట్రావెల్స్ యజమాని తెలిపారు. జమ్మకర్మీర్ పర్యటనకు కీలక కేంద్రంగా ఉన్న కోల్‌కతాలోనూ అనేక మంది రిజర్వేషన్లను రద్దు చేసుకున్నారు. తమ రిజర్వేషన్లను రద్దు చేయాలని లేదా వాయిదా వేయాలని క్లయింట్ల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నాయని టూర్ ఆపరేటర్లు చెబుతున్నారు. అయితే.. జమ్మూకర్మీర్‌కు బుకింగ్ చేయడం నిలిపేయాలని ఆదేశాలు వచ్చినట్లు మరికొన్ని ట్రావెల్ ఏజెన్సీలు తెలిపాయి. అన్ని రవాణా, బుకింగ్‌లను నిలిపివేయాలని ట్రావెల్ అసోసియేషన్ ఆఫ్ శ్రీనగర్ తమను ఆదేశించిందని, తదుపరి నోటీసు వచ్చే వరకు జమ్మూకర్మీర్ పర్యటనలకోసం కొత్త బుకింగ్‌లు చేయబోమని ప్రకటించాయి.

**ఇప్పట్లో కర్మీర్‌కు పర్యాటకులు రావడం కష్టమే...**

'పర్యటనలు రద్దు చేసుకుని పర్యాటకులు వెళ్లిపోతున్నారు. మరో నెల రోజుల ప్యాకేజీలను కూడా రద్దు చేశారు. ఇలాంటి ఘటనల తరువాత కూడా పర్యాటకులు ఇక్కడ ఉంటారని, వెంటనే ఇక్కడికి వస్తారని ఆశించలేం. గత కొన్నేళ్లుగా చేసిన మంచి పనులన్నీ వృథాగా పోయాయి. కర్మీర్‌కు మళ్లీ పర్యాటకులను రప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది'శ్రీనగర్‌కు చెందిన ట్రావెల్ ఆపరేటర్ ఐజాజ్ అలీ తెలిపారు.

**నష్టాన్ని తగ్గిస్తాం: కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

పహల్గాం దాడి నేపథ్యంలో జమ్ముకర్మీర్‌లో పర్యాటక రంగంపై పడే నష్టాన్ని తగ్గించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. జమ్మూకర్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పర్యాటక శాఖ కార్యదర్శితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు.

**ఎక్కడికక్కడ భద్రత...**

భయంతో చాలామంది పర్యాటకులు వెళ్లిపోతుండగా.. చాలా కొద్దిమంది ఉండేందుకు సుముఖత చూపుతున్నారు. 'దాడి గురించి వినగానే భయం వేసింది. ముంబైకి తిరిగి వెళ్లాలనుకున్నాం. కానీ హోటల్ సిబ్బంది మేం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా చేశారు. మాకు ఎలాంటి భయం లేదు. ఎక్కడికక్కడ భద్రత ఉంది. పహల్గాం సందర్శించాలి అనుకుంటున్నాం. పరిస్థితి బాగుంటే రేపు అక్కడికి వెళ్తాం. బయటకు వచ్చి చూడగా ఎక్కడ చూసినా పోలీసులు, సైన్యం ఉండడంతో టూరిస్టులు సేఫ్‌గా ఫీలవుతున్నారు. ఇప్పుడు భయం తగ్గుముఖం పడుతోంది'అని మహారాష్ట్రకు చెందిన ఓ పర్యాటకురాలు చెబుతున్నారు.

# తాజ్‌మహల్‌ను సందర్శించిన జేడీవాన్స్

ఆగ్రా/జైపూర్: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబం తాజ్ మహల్‌ను సందర్శించింది. తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో కలిసి బుధవారం ఉదయం తాజ్ మహల్‌కు చేరుకున్న జేడీ వాన్స్.. తాజ్ మహల్ అంతటా కలియదిరిగారు. ఓ గంటపాటు ఆ అద్భుత నిర్మాణాన్ని వీక్షించారు. సందర్శన అనంతరం 'తాజ్ మహల్ ఓ అద్భుతం. నిజమైన ప్రేమకు, మానవ నైపుణ్యానికి నిదర్శనం'అని వాన్స్ సందర్శకుల డైరీలో రాశారు. అంతకుముందు జైపూర్ నుంచి ఆగ్రా విమానాశ్రయానికి చేరుకున్న వాన్స్ కుటుంబానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘనంగా స్వాగతం పలికారు. వారు ఆగ్రా విమానాశ్రయం నుంచి తాజ్ మహల్ వరకు కారులో ప్రయాణించారు. వారి కాన్వాయ్ మార్గం వెంబడి ఉన్న మార్గాలను ప్రత్యేకంగా అలంకరించారు. వందలాది మంది పాఠశాల పిల్లలు వీధుల్లో నిలబడి, అమెరికా%-%భారత్‌ల జాతీయ పతాకాలను ఎగురవేశారు. తాజ్ మహల్ దారి పొడవునా రంగురంగుల ముగ్గులు, ఇసుకతో బొమ్మలు సహా వివిధ అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. వాన్స్ కుటుంబానికి స్వాగతం పలుకుతూ పలు చోట్ల భారీ హోర్డింగులు కూడా ఏర్పాటు చేశారు. హైప్రొఫైల్ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పర్యటన అనంతరం వాన్స్ కుటుంబం జైపూర్‌కు తిరిగి వచ్చింది. ముందే షెడ్యూల్ అయిన జైపూర్ సిటీ ప్యాలెస్ పర్యటనను వారు రద్దు చేసుకుని, నేరుగా రామ్ బాగ్ ప్యాలెస్‌కు వెళ్లారు. నాలుగు రోజుల భారత పర్యటనలో ఉన్న వాన్స్ కుటుంబం గురువారం ఉదయం అమెరికాకు తిరిగి వెళ్లనుంది.



# పహల్గాం దాడికి దీటుగా బదులిస్తాం



ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడుల వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టబోమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడిపై రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యతో అమాయకులు ప్రాణాలను కోల్పోయారు. ఈ దుర్ఘటన నన్ను కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ఉగ్రవాదంపై దేశం సంకల్పాన్ని పునరావృతం చేయాలనుకుంటున్నాను. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరు. ప్రభుత్వం అవసరమైన ప్రతి చర్య తీసుకుంటుందని దేశ ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని మాత్రమే కాదు, తెరవెనుక ఉన్న ఎంతటివారినైనా ఉపేక్షించబోం. ప్రతీకారం తీర్చుకుంటాం'అని హెచ్చరించారు.

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా**

ఉగ్రవాద దాడి తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు త్రివిధ దళాదిపతులతో రాజ్‌నాథ్ సింగ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎకె సింగ్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాతే పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా విడిచి పెట్టమంటూ ఘాటుగా స్పందించారు.

**సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం**

రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలతో కశ్మీర్, పీవోకేలో ఉగ్రవాదుల ఏరివేతకు కేంద్రం ఆపరేషన్? చేపట్టేందుకు సిద్ధమైందంటూ పలు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అందుకు ఊతం ఇచ్చేలా ప్రధాని మోదీ,రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు వరుస సమావేశాలు నిర్వహించారు. హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే కశ్మీర్ పరిస్థితులను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రధాని మోదీకి వివరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు.కేంద్రం ఆదేశాల అమలుకు త్రివిధ దళాధిపతులు సిద్ధమనే సంకేతాలిచ్చారు.పహల్గాం ఉగ్రదాడి ప్రధానాంశంగా సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం జరగనుంది. సమావేశం అనంతరం కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.


## ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి
## భౌతికకాయానికి నివాళులర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని, ఎంతో సుందరమైన, కీలకమైన ప్రాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇటీవల అక్కడ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని, ఉగ్రవాదాన్ని నిర్మూలించి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న తరుణంలో ఈ దాడి జరగడం అత్యంత విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను దేశంలోని ప్రతి పౌరుడు ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు. ఇటువంటి దాడులతో భారతదేశాన్ని ఏమీ చేయలేరని, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఉగ్రవాదుల ప్రయత్నాలు వారి అవివేకాన్ని తెలియజేస్తున్నాయే తప్ప, దేశాన్ని బలహీనపరచలేవని స్పష్టం చేశారు. దేశ సమగ్రతకు, సుస్థిరతకు భంగం కలిగించే ఎటువంటి శక్తులనైనా దీటుగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. ఈ కష్టకాలంలో జాతి యావత్తు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. దేశ భద్రత, సమగ్రత విషయంలో అందరూ ఒకే మాటపై నిలవాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సరిహద్దుల్లో అప్రమత్తత అవసరమని, అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## పహల్గాం దాడి ఎఫెక్ట్..
## పాకిస్థాన్‌పై భారత్ సంచలన నిర్ణయాలివే!

నిలిపివేయడం ఒకటి. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకుంటున్నాయి. పాకిస్థాన్‌లోని కోట్ల మంది ప్రజలకు ఈ నదులే ప్రధాన నీటి వనరు. 1960 సెప్టెంబర్ 19న ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 1965, 1971, 1999 యుద్ధాల సమయంలోనూ నిలిచిన ఈ చారిత్రక ఒప్పందాన్ని భారత్ ఇప్పుడు నిలిపివేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ విశ్వసనీయంగా, శాశ్వతంగా విడనాడే వరకు ఈ ఒప్పందం నిలిపివేతలో ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. మరో కీలక నిర్ణయంగా, అటారీ–వాఘా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే అనుమతులతో సరిహద్దు దాటిన వారు 2025 మే 1వ తేదీలోగా ఇదే మార్గం గుండా తిరిగి తమ దేశాలకు వెళ్లవచ్చని సూచించారు. సార్క్ వీసా మినహాయింపు పథకం (ఎస్.వీ.ఈ.ఎస్.) కింద పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేశారు. గతంలో జారీ చేసిన ఎస్.వీ.ఈ.ఎస్. వీసాలను రద్దు చేశారు. ప్రస్తుతం ఆ వీసాపై భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. ఇంకా, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లోని నేవల్, ఎయిర్ అడ్వైజర్లను 'పర్సన నాన్ గ్రాటా' (అవాంఛనీయ వ్యక్తులు)గా ప్రకటించారు. వారు వారం రోజుల్లోగా భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనికి ప్రతిగా ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి నేవీ, ఎయిర్ అడ్వైజర్లను భారత్ ఉపసంహరించుకోనుంది. ఇరు దేశాల హైకమిషన్లలో ఈ పోస్టులు రద్దయినట్లేనని ప్రకటించారు. ఈ అధికారుల సహాయక సిబ్బంది ఐదుగురిని కూడా ఇరువైపులా వెంటనే ఉపసంహరించనున్నారు. ఇరు దేశాల హైకమిషన్లలోని మొత్తం సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 55 నుంచి 30కి తగ్గించనున్నారు. ఈ తగ్గింపు ప్రక్రియ 2025 మే 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. సీసీఎస్ సమావేశంలో భద్రతా పరిస్థితులను సమీక్షించి, భద్రతా దళాలను అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారిని, వారికి సహకరించిన వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. ఇటీవల తహవ్వూర్ రాణాను అప్పగించిన తరహాలోనే, ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన నొక్కి చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు విజయవంతంగా జరగడం, ఆ ప్రాంతం ఆర్థిక వృద్ధి వైపు పయనిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడాన్ని సీసీఎస్ తీవ్రంగా పరిగణించిందని మిస్రీ వివరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు..
## ఓటింగ్‌కు బీఆర్ఎస్ దూరం



ఓటు వేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పాల్గొనవద్దని బీఆర్ఎస్ ప్రకటించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల సంఘం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరిగింది. ఎన్నికల కోసం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు. డ్యూటీలో 250 మంది పోలింగ్ సిబ్బంది.. 250 మంది పోలీసులతో భద్రతా ఏర్పాటు చేశారు. పోటీలో ఎంఐఎం, బీజేపీ అభ్యర్థులు ఉన్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలో ఉన్నారు. మొత్తం ఓటర్లు 112. 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. వీరిలో ఎంఐఎంకు 50, బీజేపీకి 24, బీఆర్ఎస్‌కు 24, కాంగ్రెస్‌కు 14. సరిపడ సంఖ్య బలం లేకున్నా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచిన బీజేపీ. ఈ నెల 25న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ జరగనుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటర్లు కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆదేశించింది.

## 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి
## వ్యతిరేకంగా కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

నిరసనకారులు అధికారులను డిమాండ్ చేశారు. శాంతి, న్యాయం, మత సామరస్యానికి కశ్మీరీలు కట్టుబడి ఉన్నారని ఈ నిరసన ప్రదర్శన చాటి చెప్పింది. మరోవైపు, కశ్మీర్‌లోని అన్ని పాఠశాలల్లోనూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం అసెంబ్లీల సమయంలో మరణించిన పర్యాటకుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు, సంతాప సమావేశాలు నిర్వహించారు.

**కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింని ఒమర్ చెప్పారు: ఖర్గే**

ఈ దాడి ప్రభావం స్థానిక పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పర్యాటక రంగం క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ దాడి జరగడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరులో మాట్లాడుతూ, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తనకు తెలిపారని వెల్లడించారు. "వేసవి కాలం ఇప్పుడే ప్రారంభమైంది, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం మొదలుపెట్టే సమయం ఇది. కశ్మీర్‌కు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. వారు పూర్తిగా పర్యాటక ఆదాయంపైనే ఆధారపడతారు. ఈ దాడితో ఈ ఏడాది ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని, పర్యాటకమే ప్రధాన జీవనాధారం అయినందున తాము తీవ్రంగా దెబ్బతిన్నామని ఒమర్ అబ్దుల్లా చెప్పారు" అని ఖర్గే వివరించారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు



- జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుతో ఏలూరు జనసేన పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం
- ఉగ్రవాద దాడిలో మరణించిన మృతులకు నివాళులర్పించిన రెడ్డి అప్పల నాయుడు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23
జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 28 మంది అమాయక హిందువులకుఅశృనివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకుసంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని తెలిపారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు.. జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు పార్టీ కార్యాలయంలో సగం జెండాను దించి అవనతం చేశామన్నారు. అలాగే శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు..

# పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి కలచివేసింది ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 23): ఏలూరు
పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం, వారిలో ఇద్దరు తెలుగువారు ఉండటం తనను కలిచివేసిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభివర్ణించారు. కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పహల్గాం ఘటనను సీరియస్ గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని ఎంపీ పేర్కొన్నారు. పహల్గాం ఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ఎంపీ మహేష్ కుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉగ్రమూకల దాడిలో చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లుఎంపీపుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

# పదవ తరగతి ఫలితాల లో వేలేరు కె జి వి బి పాఠశాల 100% ఉతీర్ణత







జనసముద్రం న్యూస్ కుకునూర్:ఏప్రిల్ 23
ఆంధ్రప్రదేశ్ నేడు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో కుకునూర్ మండలంలో ని వేలేరు కె జి బి వి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 100% ఫలితాలు సాధించి మండలానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చిన ప్రముఖులు అభినందనలు తెలియజేశారు

## పావని చంద్రిక ను అభినందించిన కారంపూడి మండల విద్యాశాఖ అధికారి చంద్రకళ. ఒప్పిచర్ల గ్రామానికి పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23.
రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంగడి పావని చంద్రిక 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించినందుకు ఆ పాపకు కారంపూడి మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ అభినందించ్చారు. మరియు ప్రధానోపాధ్యాయులు విజయ లలితా ఉపాధ్యాయని ఉపాధ్యాయులను గ్రామస్థులు విద్యార్థులు అభినందనలు తెలియయజేశారు.

# టెన్త్ క్లాసులో స్టేట్ లెవెల్ లో ర్యాంకు సాధించిన విద్యార్థినికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23.
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మాచర్ల నియోజకవర్గం, ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని అంగడి పావని చంద్రిక సత్తా చాటింది. 600 మార్కులు గానూ 598 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచింది. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలు వేగంగా పునర్జీవం పోసుకుంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో బుధవారం హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థకు ధీటుగా పోటీ పడుతూ, ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో సత్తాచాటడం మంత్రి లోకేష్ నిబద్ధతకు నిదర్శనం అని ఆయన అన్నారు. అలానే పావని చంద్రిక తండ్రికి నేరుగా ఫోన్ చేసి, విద్యార్థికి అభినందనలు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచడం మాచర్లనియోజకవర్గానికేకాక పలనాడుకే గర్వకారణమని ఆయన అన్నారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినిపావనీ చంద్రిక కు, పాఠశాల ఉపాధ్యాయులకు ఒప్పిచర్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, గ్రామ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా పోషణ పక్వాడ పక్షోత్సవాలు





జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23
ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ద్వారకా తిరుమల మండలం ద్వారకా తిరుమల సెక్టార్ నందు ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ పక్వాడ పక్షోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా 15వ రోజు కార్యక్రమాన్ని ద్వారకాతిరుమల సెక్టార్ గొల్లగూడెం గ్రామం నందుగల అంగన్వాడి కేంద్రం నందు ముగింపు కార్యక్రమాని ఘనముగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ టీ మేరీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొబైల్,టెలివిజన్ వాడకం తగ్గించి ఆ సమయాన్ని కుటుంబంతో ఆటలు లేదా శారీరిక కార్యక్రమాలలో గడపాలని పిల్లలకు హెల్తీ లంచ్ బాక్స్ పట్ల అవగాహన కల్పించాలని, కుటుంబం మొత్తం కలిసి భోజనం చేయడం వారు తీసుకున్న ఆహార పదార్థాలలో ఉన్న పోషక విలువలు గురించి చర్చించుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ తీసుకోవలసిన ఆహారము, వ్యక్తిగత శుభ్రత, రక్తహీనత గురించి అవగాహన కల్పించినారు.
అనంతరం జి కొత్తపల్లి సూపర్వైజర్ ఎం లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ వెయ్యి రోజుల సంరక్షణ గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించినారు. ప్రతి ఒక్కరు ఈ వెయ్యి రోజుల్లోనూ ఏ ఒక్క బిడ్డ కూడా అనారోగ్యంగా ఉండకూడదని బిడ్డలకు ప్రతినెల ఎత్తు బరువులను పరివేక్షిస్తూ మంచి పౌష్టిగా ఆహారం అందించాలని,1000 రోజుల కాలం జీవితంలోఎంతోప్రాముఖ్యమైనది అని సూచించారు. ఏఎన్ఎం. కె సుజాత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ,బాలింతలకు ,పిల్లలకు పౌష్టికాహారము ఎంత ముఖ్యమో అంతే విధంగ వ్యాధి నిరోధక టీకాలు తీసుకుంటూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని ఐరన్ టాబ్లెట్లు, క్యాల్షియం టాబ్లెట్స్ వాడాలని గర్భిణీ కూడా రక్తహీనత గురికకూడదని తెలియజేశారు. గోపాలపురం సూపర్వైజర్ కే మనీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్ నుండి అందించే పౌష్టిగా ఆహారమును లబ్ధిదారులు మాత్రమే ఉపయోగించుకోవాలని బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమం నందు సెక్టార్ నందలి అంగన్వాడీ కార్యకర్తలు, మరియు ఆశ వర్కర్ ,అంగన్వాడి హెల్పర్ తల్లులు,గర్భిణీలు బాలింతలు కిషోరి బాలికలు హాజరైనారు తదనంతరం గ్రామంలో పోషకాహారం పట్ల,వ్యక్తిగత శుభ్రత పట్ల ర్యాలీ నిర్వహించారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి అమానుషం



జనసముద్రం, ఏప్రిల్ 23, ఒంటిమిట్ట:
పర్యాటకులపై జమ్మూ కాశ్మీర్ లోఉగ్రదాడి చేయడం అమానుషమని భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండలాధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఖండించారు బుధవారం అయిన ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూనిన్న జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గామ లో జరిగిన ఉగ్ర దాడిలో దాదాపు 30 మంది మృతి చెందినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా మరణించారన్నారు. విశాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి చంద్రమౌళి తో పాటు కావలి నెల్లూరు జిల్లాకు చెందిన మధుసూదన్ కూడా తూటాలకు బలి అయ్యారన్నారు.బెంగళూరులోస్థిరపడిన మధుసూదన్ ఫ్యామిలీతోకలసి ఇటీవల కాశ్మీర్ కు విహారయాత్రకు వెళ్లారు హైదరాబాద్ ఎస్బి బి కార్యాలయంలో పనిచేస్తున్న మనీష్ రంజన్ బిహారివాసి కూడా కాల్పుల్లో చనిపోయారన్నారు. మన భారతదేశంలో చాలాసార్లు ఉగ్ర దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఉగ్రవాదులను పరిరక్షిస్తున్న పోషిస్తున్న దేశాలను గుర్తించి వాటిని సమూలంగా కూకటి వేళ్లతో సహా పెకలించి యావత్ భారతావని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. ఈ ఉగ్రవాదులు మనదేశంలోనే తలదాచుకుంటూ తరచు మనపై దాడులు చేస్తున్నారు అటువంటివారిని గుర్తించి వారికి కఠినాతి కఠినమైన శిక్షలు అవలంబించినట్లయితే వాళ్లు మన దేశాన్ని చూడడానికి భయభ్రాంతి చెందుతారన్నారు. ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్లో కూడా ఉగ్రవాదులు విద్వేషాలు చేస్తున్నారన్నారు
కేంద్రం అప్రమత్తమై ఇటువంటివి జరగకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని భారతీయ ప్రజలను కాపాడవలసిందిగా కోరుచున్నాము. అలాగే ప్రజలు కొత్త వాళ్లను చూసి వారు ఎక్కడి నుంచి వచ్చారు కనుక్కొని వాళ్ళు మన వాళ్ళు కాకపోతే మీ దగ్గరలో ఉన్న పోలీస్ యంత్రాంగానికి కూడా కొత్తవాళ్లు తిరుగుతున్నారని సమాచారం ఇవ్వడం వల్ల కూడా ఈ ఉగ్రదాడులు అరికట్టవచ్చు. దయవుంచి ప్రజలు కూడా మాకెందుకులే అనుకోకుండా ఈ ఉగ్రవాద సంస్థలు మన చుట్టూనే ఏదో ఒక రూపంలో ఎవరో ఒకరు కొత్తవారు మన గ్రామాలలో అయితే నేమి పట్టణాలలో అయితే ఏమి ప్రజలు గుర్తించి మీ పరిధిలో ఉన్న పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఉగ్రవాదులు మన దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రకరకాల కుట్టిళ్ల పూరిత ధోరణిలో మనపై దాడులు చేస్తున్నారన్నారు ఈ దాడులను తిప్పి కొట్టాలంటే భారతీయులంతా ఒకటై సమైక్యంగా నిలబడి భిన్నత్వంలో ఏకత్వంల కలసికట్టుగా భారతదేశ ఔన్నత్యం కోసం పోరాడాలని కోరుచున్నాము. ప్రతి ఒక్క భారతీయ పౌరుడు ఒక సైనికుడిలా ఉగ్రవాదుల గుండెల్లో నిద్రపోయేలా మారాలనిపిలుపునిచ్చారు

# 48వ వార్డులో నూతన సామాజిక భవనం ప్రారంభం

- 75.95లక్షల రూపాయలతో జై భారత్ నగర్ లో వెయిటింగ్ హాల్,ఫ్రీజర్ బాక్స్ లు,ఇందిరా నగర్ -1 లో శానిటేషన్ ఆఫీస్ గంకల కవిత అప్పారావు యాదవ్ తో కలిసి ప్రారంబించిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు
- కొండవాలు ప్రాంత ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గంకల కవిత అప్పారావు యాదవ్
- త్వరలో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన గంకల కవిత అప్పారావు యాదవ్



జనసముద్రం న్యూస్, కప్పారాడ,,
కంచరపాలెం,విశాఖపట్నం, ఏప్రిల్,23
జీవీఎంసీ 48వ వార్డ జై భారత్ నగర్ లో బుధవారం 48వ వార్డ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో 75.95లక్షల రూపాయల నిధులతో జై భారత్ నగర్ లో వెయిటింగ్ హాల్,ఫ్రీజర్ బాక్స్ లు,ఇందిరా నగర్ -1 లో శానిటేషన్ ఆఫీస్ భవనాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు,ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ సురేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేతులు మీదుగా వెయిటింగ్ హాల్,శానిటేషన్ ఆఫీస్,ఫ్రీజర్ బాక్స్ లు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో బీజేపీ తరుపున పోటీ చేసి గెలిచిన నాటి నుంచి నేటి వరకు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో వార్డులో సమస్యలను నాయకులు,అధికారులు దృష్టికి తీసుకువెళ్లే సమస్యలు పరిష్కరించడంలో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి అభినందనియం అన్నారు. కొండవాలు ప్రాంతా ప్రజల సమస్యలను గంకల కవిత అప్పారావు యాదవ్ తన దృష్టికి తీసుకువచ్చారని త్వరలో 48 వ వార్డు కొండవాడ ప్రజల సమస్యలను పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల జై భారత్ నగర్ లో సామాజిక భవనం కావాలని జీవీఎంసీ కౌన్సిల్లో ప్రస్తావించి సుమారు 75.95 లక్షల రూపాయలతో రెండు అంతస్తుల సామజిక భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ సామాజిక భవనం ఏర్పాటుతో జై భారత్ నగర్, ఇందిరా నగర్ -1 ప్రజలకు పలు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతిరోజు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో వార్డులో నిరంతరం పర్యటన చేయడం జరుగుతుందని, ఇప్పటికే వార్డులో పలు సమస్యలపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, జిల్లా కలెక్టర్ కు,జీవీఎంసీ మేయర్, ఇతర అధికారులకు వినతిపత్రం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సామాజిక భవనం ప్రారంభంలో వార్డులో గల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం జరిగిందని, త్వరలో వార్డులో సామాజిక భవనాలు, కమ్యూనిటీ హాలు,నూతన రోడ్లు,సీసీ కెమెరాలు,విద్యుత్ పోల్స్,నూతన వీధి దీపాలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా 75.95లక్షల రూపాయలతో సామాజి భవనం ప్రారంభించిన గంకల కవిత అప్పారావు యాదవ్ కు జై భారత్ నగర్,ఇందిరా నగర్ -1 ప్రజలు అభినందనలు తెలిపారు.

# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నకరికల్లు గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిల ప్రభంజనం.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23.
పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం నకరికల్లు జడ్పి స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో లక్షల లక్షలు తగలేసి చదువుకునే విద్యార్థులకు తల్లిదండ్రులకు, చదువు చెప్పే కార్పొరేట్ స్థాయి స్కూలునే తలదన్నేలాగా 77 మంది పరీక్షకు హాజరైతే అందులో 15 మందికి 600 కు 585, 582, 581, 577, 565, 557, 550, 548, 547, 536, 526, 519, 516, 503, 500 మార్కులు సాధించటం గర్వకారణం కార్పొరేట్ స్థాయి స్కూల్లో కూడా ఈ స్థాయిలో ఫలితాలు వచ్చి ఉండవు, ఇంత ఉన్నతమైన విద్య నేర్పించినఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులనీ అభినందించారు.



## పర్యాటకులకు పై దాడి హేయమైన చర్య - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23. ప్రశాంతంగా ఉన్న జమ్మూ లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి హేయమైన చర్యగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో అభివర్ణించారు. ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో కోరుకుంటున్నారని కొందరు వేర్పాటు వాదులు భారత దేశంలో శాంతియుత వాతావరణాన్ని జీర్ణించుకోలేక అఖండ భారతావనిలో కుల మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లో శాంతి పావురాలను ఎగురువేసేందుకు భారతీయులంతా ఐకమత్యంగా, సంఘటితంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఉగ్ర దాడిలో పాల్గొన్న ఎవరిని వదిలి పెట్టవద్ద అని, తగిన గుణపాఠం చెప్పి తీయాల్సిందేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై సంస్థలపై కచ్చితంగా ఉక్కుపాదం మోపి అణచివేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కర్మ ఫలితం ఎవర్నీ వదలదు..!

**- లిక్కర్ స్కామ్ లో సూత్రధారుల అరెస్టులు తథ్యం..!**
**- పి.ఎస్.ఆర్ నన్ను భయపెట్టాలని చూశాడు: మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23. ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం లో పాత్రధారులనే కాదు, సూత్రధారుల అరెస్టులు కూడా తథ్యం అని, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లిక్కర్ స్కాం లో దోచుకున్న ప్రజల సొమ్మును తిరిగి కక్కించి, చట్ట ప్రకారం తీసుకునే చర్యలకు కూటమి ప్రభుత్వం వెనకాడదని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం ను తలదన్నేలా గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కీంలో స్కాం జరిగిందని ఆరోపించారు. కల్తీ మద్యం తయారు చేయించి అనేక మంది ప్రజల చావుకు కారకులైన వారిని కటకటాలకు పంపి.., చట్టం కఠినంగా శిక్షిస్తోంది అని చెప్పారు. వాటాల పంపకంలోనే తేడాలు వచ్చి, ఒక్కొక్కటిగా వారు చేసిన అక్రమాలు, అరాచకాలు బయటకొస్తున్నాయని విమర్శించారు. వైయస్సార్ హయాంలో చేసిన అవినీతికి ఆనాటి ఐఏఎస్ అధికారులు జైలు బాట పడితే.., తనయుడు చేసిన అవినీతి అక్రమాలకు ఐపీఎస్ లు జైలు బాట పట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో అన్నీ తానై ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు తెరచాటు ప్రయత్నాలు చేసిన పీఎస్ఆర్ ఆంజనేయులు.. గతంలో తనను కూడా బెదిరించాడని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. సీఐడీ అరెస్ట్ చేసి, ఆంజనేయులును పోలీసులు తమదైన శైలిలో విచారిస్తే.., నివ్వెరబోయే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. సస్పెండ్ అయినప్పటికీ పోలీసు శాఖలో తనకున్న పరిచయాలను ఉపయోగించుకుని.. తనకు అనుకూలంగా మల్చుకుని, అవినీతి అధికారులను, వైసీపీ నాయకులను కాపాడేందుకు వ్యూహరచనలు చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అనేక అక్రమాలకు, దౌర్జన్యాలకు తెరచాటు వ్యూహ కర్త పీఎస్ఆరే అని ఆరోపించారు.

## ఎన్నారై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు. యాగంటి నరేష్



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో నీ దుర్గి మండలం అడిగొప్పల గ్రామం నందు 27.04.2025 అనగా ఆదివారం. గ్రామం నందు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి శిబిరం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఎల్ .వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరుగుచున్న ఈ కార్యక్రమంలో కంటికి సమస్యలు ఉన్నవారు అందరూ వినియోగించు కోవాల్సింది గా యాగంటి నరేష్ తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రావాల్సిందిగా కోరటం జరిగింది. కంటిలో శుక్లాలు మరియు పొరలు కలిగిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ అవసరం లేని వారికి తక్కువ ధరలో కళ్ళజోడు అందించటం జరుగుతుందని , వారు మాచవరం నందు మా బ్రాంచ్ లో సంప్రదించవలసినది గా వారు తెలపడం జరిగింది. ఈ ఉచిత కంటి శిబిరాన్ని గ్రామంలోని ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు ఉపయోగించకోగలరని యాగంటి నరేష్ తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9618315244

## కిచెన్ గార్డెన్ కి భూమి పూజ చేసిన ప్రిన్సిపల్ మేరీ మంజుల



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్ లో గల డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పీఎం శ్రీ పథకం క్రింద (నిధులు), కిచెన్ గార్డెన్ కొరకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ మేరీ మంజుల , పాఠశాల సిబ్బంది , స్థానిక కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా టెన్త్ రిజల్ట్ లో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలపడం జరిగింది.

## విభ స్పోర్ట్స్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23:- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డు, ఎంజి గ్రాండ్ నందు నూతనంగా నిర్మించిన విభ స్పోర్ట్స్ ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి పట్టణంలో అందరికీ అనుకూలమైనప్రాంతంలోవిబా పోర్ట్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులకు విభా స్పోర్ట్స్ నిర్వాహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.- వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపు




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23, నర్సరావుపేట: పల్నాడుజిల్లా ఏఐటీయూసీ సమితి సమావేశం నర్సరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో అరండల్ పేట జిల్లా అధ్యక్షులు. కెమెరా వెంకట్రావు అధ్యక్షతన జరిగింది
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు జరిపే ప్రయత్నం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను పల్నాడు జిల్లాలో జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గంలోకి, ప్రజల్లోకి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పల్నాడు జిల్లాలో వేలాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొంటూ, పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చే విధంగా పల్నాడు జిల్లా ఏఐటియుసి నాయకత్వం బాధ్యత వహించాలని వారు కోరారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదాన్ని కాంక్షిస్తూ ఈనెల25వతేదీనవిజయవాడలోజరగబోతున్నటువంటి రాష్ట్రవ్యాప్త కార్మిక సదస్సు ను జయప్రదం చేయాలని, సదస్సు నిర్ణయాల మేరకు సమ్మె విజయవంతంలో భాగస్వామ్యం అవుదామని వారు పిలుపునిచ్చారు. ఏ ఐ టి యుసి సీనియర్ జిల్లా నాయకులు ఏ మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 139వ మే డే దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కనీస వేతనం 35,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా మే 5వ తేదీన ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంలో భాగంగా పల్నాడు జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లాలోని యావత్ కార్మికవర్గం ఆ ధర్నాలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ శాంతి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు భూదాల శ్రీనివాసరావు ,ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, సిహెచ్.సత్యనారాయణ రాజు, బాబురావు,కాసా సాంబయ్య, భాష ప్రసన్న కుమార్, జక్రం కంబాల శ్రీనివాసరావు, నాగేశ్వరావు మోహన్ రెడ్డి, సాంసంగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో పదవ తరగతి ఫలితాలు

**- ప్రైవేట్ పాఠశాలలకు మెరుగైన విజయం**
**- నిరాశపరచిన ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు**

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23ఒంటిమిట్ట,: ఒంటిమిట్ట మండలంలో పదవ తరగతి పరీక్షలు రాసిన 322 మంది విద్యార్థులలో 177 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండల స్థాయి ఉత్తీర్ణత శాతం 55%గా ఉంది.
పెన్నా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, మంటపంపల్లి లో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఇందులో అలేఖ్య 592, జాహ్నవి 582, రోషిని 581 మార్కులు సాధించారు. ఒంటిమిట్టలోని శ్రీ సాయిభారతి హై స్కూల్ లో కూడా 21 మంది పరీక్షలు రాయగా 100%శాతం విజయం సాధించారు. రెడ్డి విహారిక 570, హప్సా సుల్తానా 568 మార్కులు పొందారు.
ఒంటిమిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది మాత్రమే పాస్ అయ్యారు. ఐశ్వర్య 566, మానస 561, సాయి ప్రణీత 516 మార్కులతో మెరిశారు.
మాధవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 71 మంది పరీక్షలు రాయగా 49 మంది పాస్ అయ్యారు. ఈ పాఠశాల నుంచి సుప్రత్ రెడ్డి 561, నవీన్ 542, హరిప్రియ 541 మార్కులు సాధించారు. రాచపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 52 మంది పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. యాసిన్ 533, మున్ ఆఫ్ 510, రాధా 486 మార్కులతో మంచి ఫలితాలు అందుకున్నారు.
చింతరాచపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 32 మంది పరీక్షలు రాయగా 9 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. గౌతమ్ 520, రెడ్డి చందన 519 మార్కులు సాధించారు.
ఏ వీ ఎస్ హై స్కూల్ లో 18 మంది పరీక్షలు రాయగా12మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

## ప్రజల ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి

**- గతంలో ఇచ్చిన ఆర్జీలకు పరిష్కారం ఏది ?**
**- వచ్చే గ్రీవెన్స్ నాటికి ఏ అర్జీ పెండింగ్ ఉండకూడదు**
**- ప్రజలకు సేవ చేసే అదృష్టం మనకు దేవుడిచ్చిన అదృష్టం**
**- కలసి కట్టుగా ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం**
**- ఓడి చెరువులో నిర్వహించిన ఎమ్మెల్యే గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన**
**- భారీగా తరలివచ్చిన వచ్చిన ప్రజలు**
**- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**







ఓడి చెరువు,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23:- ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగానికి సూచించారు. గత గ్రీవెన్స్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపారో వాటిని వెల్లడించాలని ఆయా మండలాల వారిగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత అర్జీలకు పరిష్కారం చూపకుండా తిరిగి అదే సమస్యపై అర్జీలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇకపై ప్రతి గ్రీవెన్స్ లో వచ్చే ప్రజా సమస్యల ను వచ్చే గ్రీవెన్స్ నాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అలా చూపని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భూ సమస్యలపై మధ్య మార్గంగా ఇరు వర్గాలను కూర్చోబెట్టుకొని రికార్డు ప్రకారం వాటి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. గ్రామంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. త్రాగునీటి కి ఇబ్బందులు ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ ,లైట్లు,ఉపాధిహామీ పనులు ఎక్కువగా చూపించాలని సూచించారు. ఇళ్ల స్థలాల సమస్యలపైన, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ, త్రాగునీరు,ఇళ్ల స్థలాలు, ఇండ్లు,పింఛన్లు,ఉపాధి పనులు,పాత పెండింగ్ పనులకు బిల్లులు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఓడి చెరువు నుంచి బాబాసపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని వాటిని రోడ్డు విస్తరణ పనులు చేపట్టి న్యాయం చేయాలని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. మామిళ్ళకుంట్లపల్లి నుంచి ఓడి చెరువుకు గతంలో ఉన్న పూర్వ దారిని వెడల్పు చేసే విధంగా అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఓడి మండల కేంద్రంలో పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ,బిజెపి జనసేన నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరారు. పేదలకు నీళ్ల పట్టాలు నూతన ఎన్టీఆర్ గృహాలు నూతన పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమానికి అమడగూరు,ఓడి చెరువు,నల్లమాడ మండలాల నుంచి వందలాదిమంది ప్రజలు తరలివచ్చారు. భూ సమస్యలు,త్రాగునీటి ఎద్దడి, రోడ్లు, ఉపాధి కల్పించాలని ప్రజల నుంచి సుమారు 238 అర్జీలను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి ,ఇరిగేషన్,ద్వామా,డి ఆర్ డి ఏ, అగ్రికల్చర్ ,హార్టికల్చర్ , ఐసిడిఎస్,రెవిన్యూ ,పోలీస్ తదితర శాఖ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కన్వీనర్లు జయచంద్ర,గోపాల్ రెడ్డి, మైలే శివశంకర్,రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్,మాజీ జెడ్పీటీసీ లు పిట్టా ఓబుల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు బొడ్డు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా,జాకీర్,రామాంజీ ,జనసేన కన్వీనర్లు మేకల ఈశ్వర్ , బీజేపీ వీరాంజి, కూటమిపార్టీలనాయకులుకార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా శాంతియుత ర్యాలీని నిర్వహించిన ముస్లిం సోదరులు





దొనకొండ ఏప్రిల్ 23 జనసముద్రం న్యూస్, మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఈరోజు దొనకొండ లో భారీగా శాంతియుత ర్యాలీని నిర్వహించారు.
ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ భారతదేశంలో ముస్లింల హక్కులను హరిస్తున్నారని, ముస్లింలు వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న వక్ఫ్ భూములను ఆస్తులను చట్టం రూపంలో ప్రభుత్వం దోచుకోవటానికి తెరతీసిందని అలాగే ఈ వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర సభ్యుల నియామకము తమ హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని, చట్టం అందరికీ ఒకేలాగా ఉంటుంది అని చెప్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ముస్లింల విషయంలో మాత్రం మరోలా ఎందుకు వ్యవహరిస్తుందని అన్నారు.
ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముస్లింలకు ఇబ్బంది కలిగించే విషయముగాను, రాజ్యాంగంలో ఇవ్వబడినటువంటి మత స్వేచ్ఛని మత కార్యకలాపాల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరికాదని దొనకొండ ముస్లిం పెద్దలు లౌకిక దేశమైన భారత దేశము అన్ని మతాలకు సోదర భావాన్ని కల్పించే అత్యున్నత దేశమని ఈ దేశంలో హిందూ ముస్లింలు భాయ్ భాయ్ గా ఉంటున్న తరుణంలో ఇలాంటి సున్నితమైన అంశాల పట్ల చట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం సమాజంలో భయాందోళనలు రేకెత్తించే విధంగా ఉన్న
ఈ చట్టాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నామని మత పెద్దలు తెలిపారు.
ఈరోజు ఉదయం జరిగిన ర్యాలీలో ముస్లిం పెద్దలు సోదరీ సోదరుల శాంతియుత భారీ ర్యాలీలో పాల్గొన్నారు ఇందులో భాగంగా పలువురు వక్తలు మాట్లాడుతూ
ముస్లింలు లౌకికవాదులు మానవతావాదులు అందరూ పాల్గొని శాంతియుత ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మసీదు లో ప్రతినిధులు ఉలమాలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

**- రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ఆశయం**

**- రైతులకు 30 వ్యవసాయ ట్రాన్స్ ఫార్మార్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



ఓడి చెరువు, జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 23: ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.ఓడి చెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కలిసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని తెలిపారు.వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ సర్వీసులు పెండింగ్లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు చేసేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజక వర్గానికి సుమారు 150 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేశామని గుర్తు చేశారు.ఓడి చెరువు అమడగూరు,నల్లమాడ మండలాలకు సంబంధించిన రైతులకు సుమారు 30 ట్రాన్స్ఫార్మర్లను బుధవారం అందించినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో మన నియోజక వర్గానికి అదనంగా మరో 200 ట్రాన్స్ఫార్మర్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిభాగంలో పంపినట్లు తెలిపారు. అవికూడాత్వరలో మంజరూ అవుతాయని తెలిపారు. రైతులకు కావలసిన వ్యవసాయ సర్వీసులు పరికరాలు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కనీసం రైతులకు ప్రభుత్వం నుంచి వ్యవసాయ పరికరాలు విద్యుత్ పరికరాలు కూడా అందించలేక పోయారని పేర్కొన్నారు.రైతులకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అనంతరం రైతులకు 30 ట్రాన్స్ఫార్మర్లనుఎమ్మెల్యే మాజీ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు.అనంతరం వేమారెడ్డి పల్లి,ఎం కొత్తపల్లి , ఇనగలూరు పంచాయతీలోని లే అవుట్ ఇంటి స్థలాల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీఏ ఓబులేసు ఏఈ చంద్రనాయక్,మండల కన్వీనర్లు జయచంద్ర,గోపాల్ రెడ్డి ల్,శివశంకర్ మాజీ జెడ్పిటిసిలు పిట్టా ఓబుల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర డైరెక్టర్ కాలెనాయక్,జయాన్న ,మహబూబ్ బాషా,ఓబుల్ రెడ్డి,నిజం,అంజినప్ప,జాకీర్,కూటమి పార్టీలనాయకులుకార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి మండిపల్లి

## స్టేట్ గెస్ట్ హౌస్ లో ప్రజా దర్బార్ కు విశేష స్పందన





రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23:- రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

మంత్రివర్యులు ప్రజాదర్బార్ కార్యక్రమానికి వచ్చిన బాధితులను ఒక్కొక్కరిని పిలిచి వారి సమస్యలు ఓపికగా విని అర్జీ దారిని సమస్యపై సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే వారికి అధికారులపై, ప్రజాప్రతినిధులపై నమ్మకం ఉంటుందని జిల్లా అధికారులు బాధితులు తమ దగ్గరికి వచ్చినప్పుడు వారిని నిరుత్సాహపరచకుండా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు

## పహాల్గాం ఉగ్రవాద ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశం

## ఒంటిమిట్టలో హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 23,ఒంటిమిట్ట, : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో బుధవారం జరిగిన దారుణ ఘటనపై దేశమంతా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అమాయక యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర చింతన కలిగిస్తోంది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ, కడప జిల్లా ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఒంటిమిట్ట మాడవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు, దేశభక్తి నినాదాలు మ్రోగిస్తూ ఊరేగిన వారంతా అమరులైన యాత్రికులకు అంజలి ఘటించారు. "పాకిస్తాన్ డౌన్ డౌన్", "ఉగ్రవాదానికి అంతం చేయాలి. "ముష్కరులను ఉరితీయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి మహిళలు, యువత, చిన్నారుల సహా అన్ని వయసులవారు పెద్ద సంఖ్యలోహాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా హిందూ పరివార సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, "జమ్ము కాశ్మీర్లో పర్యాటక వృద్ధిని అడ్డుకునేందుకు, భవిష్యత్తులో జరగనున్న అమర్నాథ్ యాత్రను నిలిపివేయాలనే కుట్రపూరిత ప్రయత్నంలో భాగంగా ఈ ఘోరహత్యలు జరుగుతున్నాయి. ఇది దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు" అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దాడిపై తీవ్రంగా స్పందించి, దోషులకు కఠినమైన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనల హెూరు మొదలైంది. పలు నగరాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహిస్తూ అమరుల కుటుంబాలకు మద్దతు తెలుపుతున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమగ్ర పోరాటం నిర్వహించాలని కోరుతూ ప్రజలు గళమెత్తుతున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు బిజెపి నాయకులు వేణుగోపాల్ రాజు గంగిరెడ్డి బాలరాజు శివరాజు తదితరులు పాల్గొన్నారు

## పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23. మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మూడవత్ శ్రీను నాయక్ కుమారుడు అరవింద్ పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.

## 24వ తేదీన మంత్రి మండిపల్లి లక్కిరెడ్డిపల్లి కి వస్తున్నాడు పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొనండి:

## మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23.

లక్కిరెడ్డిపల్లి మండలానికి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి కార్యకర్తలతో మమేకం అవ్వడానికి 24వ తేదీన లక్కిరెడ్డిపల్లి కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వస్తున్నాడని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నానని మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ తెలియజేశారు మంత్రి కార్యక్రమాలు గురువారం 10:30 గంటలకు ప్రభుత్వ హాస్పిటల్ నందు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంఅనంతరం11గంటలకుమండల సర్వసభ్య సమావేశం ఉంటుందని తెలియజేశాడు

# బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

## - లబ్ధిదారుని ఇంట్లో కలెక్టర్ తో కలిసి భోజనం మంత్రి పొన్నం ప్రభాకర్



జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 23 :
(కోహెడ ప్రసాదరావు)

రేషన్ దుకాణాలలో సన్న రకం బియ్యం పంపిణీ దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేస్తుందని బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని రేషన్ బియ్యం లబ్దేదారుడైన తలారి చంద్రయ్య మల్లవ్వ గృహంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన మంచి రకం బియ్యం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నపు రకం బియ్యాన్ని రేషన్ షాపుల్లో పేద ప్రజలకు అందించడం చారిత్రాత్మక నిర్ణయం అని ఇది దేశములోనే ప్రథమమని ఆయన అన్నారు. పని పాట లేని ప్రత్యర్థులు కొందరు దీన్ని రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు త్వరలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. రేషన్ షాపుల్లో సన్నపు రకము బియ్యం పంపిణీ తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణము గురుకులాల్లో నాణ్యమైన భోజనం వంటే సంక్షేమ కార్యక్రమాలలో తమ ప్రభుత్వం ముందున్నదని కొనియాడారు. అలాగే ప్రస్తుతం వరి ధాన్యాన్ని సేకరించడంతోపాటు సన్నపు రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు భూభారతి చట్టం ద్వారా రైతుల హక్కులను భూములను ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తున్నామని తెలిపారు. సన్నపు రకము బియ్యం పంపిణీ లబ్ది దారుడైన చంద్రయ్య మల్లవ్వ దంపతులు మంచి భోజనం అందించారని వారిని అభినందించారు. తాము గుడిసెలో ఉంటున్నామని ఇల్లు మంజూరీ చేయాలని కోరగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇల్లు మంజూరీకి భరోసా ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొనకొండలో భారీగా రేషన్ బియ్యం సీజ్





దొనకొండ ఏప్రిల్ 23 జనసముద్రం న్యూస్: మండల కేంద్రంలో 170 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత-మంగళవారంరాత్రిదొనకొండ లోని బాధాపురం రోడ్లో మాదాల రాము ఇంటిని అధ్యకుఇవ్వగా దానిలో 170 బస్తాలు రేషన్ బియ్యం ఉన్నట్లు పక్కా సమాచారం ఇవ్వడంతో అధికారులు వచ్చి వాటిని గుర్తించి ఉన్నారు. ఈ సమాచారంతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రవిబాబు ఎస్ఐ నాగేశ్వరరావు డిటి రాధాకృష్ణ వీఆర్వో బొరయ్య మాచర్ల వీఆర్ఏ రాజేశ్వరి పాల్గొని రేషన్ బియ్యం తనిఖీ చేసి కేసు నమోదు చేసి రేషన్ బియ్యాన్ని గోడౌన్ కి అధికారుల సమక్షంలో పంపించడం జరిగినది

## 2025 పదవ తరగతి ఫలితాలలో దేవినేని చంద్ర కౌశిక్ మండలం ఫస్ట్

**- అనన్య విద్యార్థి కౌశిక్ 589/600 మార్కులతో ఫస్ట్.**

**- శ్రీవిద్యా స్కూల్ విద్యార్థి 583/600 మార్కులతో సెకండ్**

**- ప్రవేట్ స్కూల్ విద్యార్థులదే పై చేయి..**



లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23 లింగపాలెం మండలం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అనన్య స్కూల్ 100 % విజయం సాధించారు. మొత్తం 93 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 600 మార్కులకు గాను 589 మార్కులు దేవినేని చంద్ర కౌశిక్ సాధించినట్లు అనన్య స్కూల్ డైరెక్టర్ రాంబాబు తెలిపారు. శ్రీవిద్య స్కూల్ నందు పదవ తరగతి ఫలితాలలో ఎన్. హనీఫ్ 583 మార్కులు సాధించినట్లు శ్రీవిద్య స్కూల్ డైరెక్టర్ రత్నాకర్ తెలిపారు.

మొత్తం 43 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.


## జమ్మూ కాశ్మీర్ లో ప్రహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల మీద జరిగినటువంటి ఉగ్రదాడి అమానుషం

## కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన కదిరి పట్టణ బిజెపి నాయకులు



కదిరి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23:- 22 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లో ప్రహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల మీద జరిగినటువంటి ఉగ్రదాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ అధ్యక్షులు ఫీట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు కదిరి పట్టణం లో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో అశ్రునివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత భూతల స్వర్గాన్ని తలపించే ఆ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో పర్యాటకులు విహారయాత్రలకు ఎక్కువ సంఖ్యలో రావడం,అక్కడ ఉన్నటువంటి యువతకు ఉపాధి లభించడం, భారతదేశంలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉండటం ఓర్వలేక ఉగ్రమూకలు ఈ దాడికి పాల్పడడం అమానుషం, పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినటువంటి వారు ఎంతటి వారైనా భారత ప్రభుత్వం సహించదని ఖండించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపులు గంగాధర్,రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాదిక్ భాషా,మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్,జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్,కిసాన్ మొర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమివుల్లా,కొత్త రమేష్ బాబు,ఎర్రం శెట్టి రమేష్ బాబు, బిజెపి నాయకురాలు కృష్ణవేణి అమ్మ,పఠాన్ రెహానా,నంది శెట్టిబాబు,ఖద్దరువెంకటరమణ,రమణ,వెంకటేష్, పట్టణప్రధానకార్యదర్శిహరీష్,నాగార్జున,చలపతి,శ్రీనివాసులు,అనురాధ,స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ దాడిలో ప్రాణాలు అర్పించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాలలో ఎస్సీ హాస్టల్ 1 విద్యార్థి జడ్పీ పాఠశాల ఫస్ట్ ర్యాంక్



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి.

స్థానిక దొనకొండ మండలంలోని ఎస్సీ హాస్టల్ 1 విద్యార్థి కోటేశ్వరరావు జడ్పీ పాఠశాల లో చదువుతూ ఉండగా 600కి 551 మార్కులు వచ్చినవి. హాస్టల్ వార్డెన్ మంత్రు నాయక్ తెలియజేసీ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు

# ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గకి క్రీడాకారులు రుణపడి ఉంటారు.క్రీడ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు'

**- క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలియజేసిన జూడో అసోసియేషన్ శ్రీ సత్య సాయిజిల్లా అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ నాయుడు.**



పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 23:– క్రీడాంధ్రప్రదేశ్,ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సత్య సాయి జిల్లా జూడో సంఘం అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు. క్రీడా కోటా పెంపుపై ఆయన విలేక రులతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.క్రీడా కోటాను రెండు నుంచి మూడు శాతం పెంచి, ప్రవేశ పరీక్షతో సంబంధం లేకుండా క్రీడాకారులను నేరుగా ఉద్యోగావకా శాలు కల్పించేలా జీవో నెం 4ను విడుదల చేసిన సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ శాఖలు,స్థానిక సంస్థలు,ప్రభుత్వ రంగ సంస్థలు,పోలీస్,ఎక్సైజ్, అటవీశాఖలతో సహా యూనిఫాం సర్వీసులన్నింటి లోనూ పోటీపరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయన్నారు.గతంలో 30 క్రీడలకు మాత్రమే కోటా వర్తించే దని, మూడు శాతం అమలుతో 65 క్రీడలకు వర్తి స్తుందన్నారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరి మితి పదేళ్లలోపుమాత్రమే ఉండేదని,ఈ నిబంధనను ఎత్తివేయడం క్రీడాకారులకుమంచి ఉపశమనంఅని వారు స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వు లతో రానున్న రోజుల్లో యువత క్రీడలవైపు ఎక్కువగా ఆకర్షితులయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రామకృష్ణ వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సభ కోసం కసరత్తు ప్రారంభించండిజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు






జనసముద్రం న్యూస్,నరసరావు పేట, ఏప్రిల్ 23
మే 02 న రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ కోసం కసరత్తు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి పర్యటనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
జిల్లా నుంచి 30,000 మంది సభకు హాజరవనున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిథులతో సమన్వయం చేసుకుని నియోజక వర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ&వార్డు సచివాలయ స్థాయిల నుంచి ఎంత మంది ప్రజలు ఏయే మార్గాన సభకు వెళ్లనున్నారో వివరాలు సేకరించాలన్నారు.
600 వరకూ బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భోజన వసతి, ఎండలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడికక్కడ చల్లని తాగునీరు, మజ్జిగ అందించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# .జమ్మూ కాశ్మీర్ లో ప్రహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల మీద జరిగినటువంటి ఉగ్రదాడి అమానుషం

## కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన కన్నాపురం గ్రామ కూటమి నాయకులు





జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 23,
22 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లో ప్రహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల మీద జరిగినటువంటి ఉగ్రదాడిని ఖండిస్తూ కన్నాపురం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం కన్నాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో అశ్రునివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత భూతల స్వర్గాన్ని తలపించే ఆ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో పర్యాటకులు విహారయాత్రలకు ఎక్కువ సంఖ్యలో రావడం,అక్కడ ఉన్నటువంటి యువతకు ఉపాధి లభించడం,భారతదేశంలోఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉండటం ఓర్వలేక ఉగ్రమూకలు ఈ దాడికి పాల్పడడం అమానుషం, పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ ఇలాంటిదుశ్చర్యలకుపాల్పడినటువంటివారు ఎంతటివారైనా భారతప్రభుత్వం సహించదని ఖండించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు.

**- అర్హులైన లబ్ధిదారులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు.**
**- లోపం అధికారులుదా?.... ప్రజాప్రతినిధులదా?.**



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 21
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం పలు గ్రామాలలో గ్రామ కార్యదర్శులు తప్పుడు సర్వే రిపోర్ట్ వల్ల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు ఎంపిక లో పొరపాట్లు జరిగాయని నిజమైన లబ్ధిదారులకు లిస్టులో పేరు రాకపోవడం చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అనుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో పొరపాట్లు జరిగినందున అధికారులు మళ్లీ రీ సర్వే తో నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని బయ్యారం మండల ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అనుచరులకు మాత్రమే ఇల్లు ఎంపిక చేశారని నిజమైన లబ్ధిదారున్ని గుర్తించలేదని బయ్యారం మండల ప్రజలు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలానే ఉంటే రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో లోటుపాట్లు గమనించి మళ్లీ రీ సర్వే చేయించి నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని బయ్యారం మండల లో పలు గ్రామాల ప్రజలు కోరారు.

# విద్య తోనే మనిషికి తగిన గుర్తింపు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**-చదువే మన పిల్లలకు శాశ్వత ఆస్తి**
**-ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించండి**
**-మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**






ఓడి చెరువు,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23:– విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన వశిష్ట స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివిస్తే భవిష్యత్ లో వారికి శాశ్వత ఆస్తి అవుతుందని అన్నారు.బాలిక బాలుడు అనే తేడా లేకుండా పిల్లలను బాగా చదివించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తల్లిదండ్రులను కోరారు.పదవ తరగతి లో ఉత్తీర్ణులైన పుట్టపర్తి నియోజకవర్గ విద్యార్థులందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులు ఇష్టమైన రంగాన్ని ఎన్నుకొని అందులో రాణించాలని పిలుపు నిచ్చారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు మానవతా విలువలు పెంపొందించుకోవాలనిసూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించాలని కోరారు. పిల్లలకు మనము ఇచ్చే చదివే శాశ్వత ఆస్తి అని పేర్కొన్నారు. పదవ తరగతి లో రాష్ట్ర నాలుగో ర్యాంకు నచ్చాయి జిల్లాలో స్థానం సంపాదించిన ఓడి చెరువు మండలం వడ్డీవారి పల్లి చెందిన ఉత్తం రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డిని 591 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన నవదీప్, 586 మార్కులు సాధించిన హర్షిని ని తో పాటు వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందించారు.అలాగే వశిష్ఠ పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులనుసిబ్బందినిప్రత్యేకంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయ చంద్ర, ఎస్ఐ మల్లిఖార్జున రెడ్డి ,వశిష్ఠ పాఠశాల కరస్పాండెంట్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఘటన దురదృష్టకరం

## - కేంద్రానికి అండగా ఉంటాం... మంత్రి పొన్నం ప్రభాకర్



జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 23:
(కోహెడ ప్రసాదరావు )
జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేయడం దురదృష్టకర సంఘటనని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బుధవారం పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిందేనని అన్నారు.
రాజకీయపక్షాల మధ్యవిభేదాలు ఉండవచ్చునేమో కానీ దేశభద్రతకు సామాన్యులకు ముప్పు కలిగిన సందర్భంలో ఏకమై కలసికట్టుగా పని చేస్తామని అన్నారు. ఉగ్రవాదులు సామాన్యులను పొట్టన పెట్టుకోవడం దురదృష్టకరమని వారిపై కఠిన చర్యలకు కేంద్రం సిద్ధంగా ఉండాలని అందుకు తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ సాయుధపోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.
అనంతరం శ్రీ లక్ష్మీ గార్డెన్ లో కురుమ ఆత్మీయ సమ్మేళనంలోమంత్రిపొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.
19 ఏళ్లు బతికి చరిత్ర సృష్టించిన దొడ్డి కొమురయ్య వందేళ్లైన మనకు ఆదర్శం అనిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమురయ్య మనకు స్పూర్తిగా విగ్రహాలు ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు.
రాజకీయంగా మీ దగ్గర ఉన్న స్ఫూర్తి అవకాశాలు వస్తాయి
42 శాతం రిజర్వేషన్లు అమలు ఐతే రాజకీయంగా అందరికీ న్యాయం జరుగుతుందని, త్వరలోనే కురుమ ,గొల్ల కార్పొరేషన్ వేరు వేరుగా ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతాని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ ధర్నాను విజయవంతం చేయండి

## టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్





జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి
పల్లె సతీష్ గౌడ్ ఏప్రిల్ 23
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఈ నెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పెన్షనర్స్ సమస్యల సాధన కొరకు చేయనున్న ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకొని టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవ అధ్యక్షులు కట్టా నాగభూషణాచారి మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించి ఉద్యోగులకు పెన్షనర్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి తక్షణమే అమలు చేసి ఎరియర్స్ పూర్తి మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రతి జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహిస్తూపెన్షనర్లకువైద్యాన్నిఅందించడంతోపాటు ఈ హెచ్ ఎస్ క్రింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితి లేని నగదు రహిత వైద్య చికిత్సలు అన్ని కార్పోరేట్ మరియు ప్రైవేటు వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యం అందించాలని కోరినారు. అదేవిధంగా అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్లందరికీ ఆసరా పెన్షన్లు పౌరసరఫరా కార్డులు ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సమస్యల సాధనకై ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద టా ప్ర రాష్ట్ర శాఖనిర్వహించనున్నపెన్షనర్ల ధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నలుమూల నుండి పెన్షనర్స్ అధిక సంఖ్యలోపాల్గొనిధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు


# మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు

## తోటి స్నేహితురాలులకి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.23) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఎస్ ఎస్సి20062007బ్యాచ్ఆధ్వర్యంలోస్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.
తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థి లావణ్య కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతుందని, విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలికి ఆమె మనోధైర్యం కోల్పోకుండా ఉండేందుకు,ఆమెకుఅండగా మేమంతా ఉన్నామని భరోసా కల్పించి,ఆమెలో ఆత్మస్థైర్యాన్ని నింపి,ఈ సమయంలో ఆమె ఆరోగ్యం కోల్పోకుండా ఉండేందుకు రూ.20,000/–వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మరో స్నేహితురాలు గీతాంజలి భర్త (హార్ట్ స్ట్రోక్) కారణంగా అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ దుఃఖ సమయంలో ఆమెకు కాస్త సహాయం చేయడం,అండగా నిలవడం అవసరం.గీతాంజలికి మనోధైర్యాన్ని కల్పించి ఆమె కుటుంబానికి మేమున్నామంటూముందుకువచ్చి రూ.20,000/–వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు.ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు ఇటికల నవీన్,జావాజీ సునీల్,పుట్ట శ్రీకాంత్,టంగుటూరి నరసింహ,చిరుగురాజు శివకుమార్,నీలకంఠశ్రీకాంత్,చిందంగిరీష్,తాతరి లక్ష్మణ్,థలారిలింగం,చింతల రవి,మహేష్ అనంత్ రామ్,నితిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్
కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి మరియు కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చేలా. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు వివరించి.. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఎంతోమంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందామో .రైతులకు జరిగిన మేలు గురించి అన్ని వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేటట్లు వారికి గత ప్రభుత్వ పరిపాలన విధానాన్ని... నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలపాలని సూచించారు.
అలాగేసభకువచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, భోజన సదుపాయం నాయకులు,కార్యకర్తలుదగ్గరుండిచూసుకోవాలని... ఎండలుతీవ్రతఅధికంగా ఉండటం వల్ల మంచినీటి సదుపాయంకు అంతరాయం కలగకుండా.. ఎటువంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తనకి ఫోన్ చేయాలని తెలిపారు... ఈ రజతోత్సవ వేడుకలను ఒక పండగ వాతావరణం గా చేసుకోవాలని.. ఎంతో కష్టపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని.. గత పదిఏ ళ్లుగా ఎంతో అభివృద్ధి చేసుకున్న రాష్ట్రం.. నేడు వ్యాపారాలు లేక చెరువులు, ప్రాజెక్టులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయి అటు రైతులకు ఇటు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 24,ఏప్రిల్,2025

## పహల్గామ్ ఊచకోతను అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తీవ్రంగా ఖండిస్తుంది.

## బండారి శేఖర్ ఏ ఐ ఎఫ్ బి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి



జనసముద్రం న్యూస్ కరీంనగర్
ప్రతినిధి సతీష్ గౌడ్ ఏప్రిల్ 23

జమ్మూ కాశ్మీర్‌లో 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హత్య చేయడాన్ని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల కుటుంబాలకు ఎఐఎఫ్ బి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. దాడిలో చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు.

వారు త్వరగా కోలుకోవాలని ఎఐఎఫ్ బి ఆకాంక్షిస్తోంది.

ఈ భయంకరమైన నేరానికి పాల్పడిన వారిని పట్టుకుని శిక్షించాలి. ఈ దారుణమైన దాడికి కారణమైన శక్తులను న్యాయం ముందు నిలబెట్టడంలో కేంద్ర ప్రభుత్వం ఏ రాయినీ వదిలిపెట్టకూడదు. నేరానికి పాల్పడినవారు దేశానికి, ముఖ్యంగా కాశ్మీర్ ప్రజలకు శత్రువులు. రద్దీగా ఉండే పర్యాటక ప్రదేశాలలో భద్రత లేకపోవడంతో సహా దాడి యొక్క అన్ని కోణాలను దర్యాప్తు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

తీవ్రవాద ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ విషాద సమయంలో భారత ప్రజలతో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నిలుస్తుంది.

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించిన విజయనగర్ కాలనీవాసులు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేసిన సందర్భంగా విజయనగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ వారు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని, డివిజన్ అభివృద్ధి కొరకు నేను మా ఎమ్మెల్యే గాంధీ నిరంతరం అందిబాటులో ఉంటామని అన్నారు. కార్యక్రమంలో విజయనగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ స్వరూప, వైస్ ప్రెసిడెంట్స్ మురళి కృష్ణ మోహన మరియు లింగారెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఓఇ ప్రతిభా కళాశాలలో విద్యార్థులకు బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు



కరీంనగర్(జనసముద్రం న్యూస్)ఏప్రిల్ 24:

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా "ప్రాజెక్ట్ మిత్ర" పేరుతో తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా నేడు సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల అలుగునూర్ నందు బాక్స్ టెలిఫోన్లు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ ఫోన్లు ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) ఆధారంగా పనిచేస్తాయని టెక్నీషియన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి, మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కశ్మీర్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించిన గంగిశెట్టి రాజు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి సతీష్ గౌడ్ ఏప్రిల్ 23

మంగళవారం రోజు కశ్మీర్ పహల్గాం లో జరిగిన దారుణమైన సంఘటనను ఒక భారతీయునిగా తీవ్రంగా ఖండిస్తున్నాను అని బీజేపీ నాయకుడు గంగిశెట్టి రాజు అన్నారు.అమాయకులైన హిందువులను మీరు హిందువులా..? ముస్లింలా..? అని అడిగి హిందువులనగానే వారిని విచక్షణా రహితంగా మహిళలు పిల్లలు అని చూడకుండా కాల్చి చంపారు..

ఎక్కడ చచ్చారు మానవతా వాదులు, ఈ సోకాల్డ్ సెక్యులర్లు..? ఇంకా ఉపేక్షిస్తే చేతగాని వాళ్ళం అనుకుని మరిన్నీ దాడులకు దిగే అవకాశం ఉంది కాబట్టి అలాంటి పరిస్థితి తలెత్తక ముందే, పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ పటంలో లేకుండా నామరూపాలు లేకుండా చేయాలని బీజేపీ నాయకులు గంగిశెట్టి రాజు డిమాండ్ చేసారు.

## కీబోర్డ్ ప్లేయింగ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులును అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24

కూకట్పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి కాలనీలో నివాసం ఉంటున్న మేడిది లలిత కుమారి .తన ఇద్దరు చిన్నారులు 8 సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ 5 సంవత్సరాల మేడిది అభిజ్ఞలతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం ..అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు.. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1, 2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హోలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇన్స్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా.. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీఛర్డ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు ఏప్రిల్ 14 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ మరియు హోలేల్ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టెన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు...

## మెట్టు లీల బాల్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అబితా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.23) జనసముద్రం న్యూస్

పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ హైదరాబాద్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత మెట్టు బాల్ రెడ్డి - లీల దంపతుల 25వ సంవత్సరం పెళ్లి రోజు సందర్భంగా ఆయన సోదరుడు మెట్టు రాజశేఖర్ రెడ్డి అబిత ఫౌండేషన్ అనాథ ఆశ్రమం నారపల్లిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెట్టు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా సోదరుడు మెట్టు బాల్ రెడ్డి అనునిత్యం పేద ప్రజల శ్రేయస్సు కోసం,యువత అభ్యున్నతి కోసం పాటుపడుతూ ఉంటారు.ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేస్తున్నటువంటి మెట్టు లీల బాల్ రెడ్డి దంపతులు నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో,సుఖసంతోషాలతో ఆనందమైన జీవితాన్ని గడపాలని 100 వసంతాలు కలిసి జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలను విద్యార్థులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసిన తూము వేణు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దేనని, కాంగ్రెస్ పార్టీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు త్రోసిపుచ్చారు. గడిచిన 10 సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి దోపిడీ పాలనను కొనసాగించింది, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసగించి ఓట్లు దండుకొని రెండుసార్లు అధికారం చేపట్టింది వాస్తవం కదా అని నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువ శక్తిని నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరిట అప్పులు చేసి కాంట్రాక్టుల పేరిట కమిషన్లు కొట్టేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన

బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలకు , నాయకులకి కాంగ్రెస్, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు అధికారులకు ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండేవారు కాదని, కనీసం ఫోన్లో కూడా కేసీఆర్ తో మాట్లాడే అవకాశం ఎమ్మెల్యేలకు ఉండేది కాదని తూము వేణు గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన చేస్తున్న తరుణంలో మూడుసార్లు మాధవరావు కృష్ణారావు ఎమ్మెల్యే హోదా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి నిధులు అడిగిన సందర్భాలు ప్రజలందరికీ తెలుసు అని తెలియజేశారు.

బి ఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కి సమాధానం చెప్పే ధైర్యం లేకనే కేసీఆర్ అసెంబ్లీ కి హాజరుకాకుండా ఇంట్లో పండుకుంటున్నాడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కనుసన్నలలో జరిగిన చెరువులకబ్జాలు,అక్రమ కట్టడాల వలన వాతావరణ సమతుల్యత లోపించి తెలంగాణ రాష్ట్రంలో జలవనరులు తరిగిపోయాయి అన్నారు.

కూకట్పల్లి నియోజకవర్గంలోని మైసమ్మ చెరువు మాయమైపోయిందనికామునిచెరువుకనిపించకుండా పోయిందని, సున్నంచెరువు చిక్కిపోయి , రంగధాముని చెరువు రాబందుల పాలయ్యిందని తూము వేణు అన్నారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి చిత్తశుద్ధి ఉంటే మన ఊరు మన చెరువు అనే అంశం ప్రధానంగా బహిరంగ చర్చకు రావాలి అని వేణు సవాలు చేశారు. ఎన్నికలలో పూర్తిస్థాయిలో అభ్యర్థులను నిలబెట్టే సామర్థ్యం కోల్పో పోయిన బి ఆర్ ఎస్ పార్టీ తిరిగి అధికరం లోకి వస్తుంది అనే పగటికలలు కనటం మానుకోవాలని హితవు పలికారు.

అబ్దుల్ కలాం కలలు కనమన్నారు, ఆ కలలు సాకారం చేసుకోమన్నారు గాని, పగటి కలలు కనమని చెప్పలేదు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి తూము వేణు గుర్తుచేశారు.

## ఇంటర్ ఫలితాల్లో 'టైమ్స్'కళాశాల విజయకేతనం

## అభినందించిన కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్,ప్రిన్సిపల్ బోటనీ వెంకన్నలు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.23)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు.ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న మాట్లాడుతూ

తమ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంగ లిఖిత 468/470,బైపీసీ విభాగంలో ఇఫత్ కౌసర్ 436/440,సిఇసి విభాగంలో దీక్షిత 493/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు.

అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో సిమ్రాన్ కుమారి 972/1000,బైపీసీ విభాగంలో విద్యార్థిని నిహారిక 979/1000,సిఇసి విభాగంలో విద్యార్థిని వినూత్న 980/1000 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆయా విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు.

ఈ మేరకు బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తోపాటు కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్,డైరెక్టర్ అమితేష్ రాయ్ లు మెమొంటెలు అందజేసివిద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోటని వెంకన్న మాట్లాడుతూ క్రమశిక్షణ,సభ్యత,నైతిక విలువలతో కూడినవిద్యను మేము విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.అనుభవజ్ఞులైన లెక్చరర్లతో పాఠాలను బోధించడం,విద్యార్థుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు.కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ మాట్లాడుతూ అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కులను సాధించారని చెప్పారు.తమ కళాశాలలో విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదువుతున్నా రని అందుకే మంచి ఫలితాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఇదే తమకళాశాలవిద్యార్థులవిజయరహస్యమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.స్వామి, మహమ్మద్ రఫీ,రమేష్,ఎం సునీల్ కుమార్, ం(శీనివాస్,పిట్టలఅంజనేయులు,శిరీష,దీపిక,మౌనిక, మాటూరి ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రవాద దాడి పై హిందు సంఘాల నిరసన ర్యాలి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి పి శ్రీనివాస్.

హిందువులనే లక్ష్యంగా పెట్టుకుని కాల్చి చంపిన ఉగ్రవాదులు -ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆమనగల్ మున్సిపాలిటీలో అటల్ బిహారి వాజ్పేయి చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్ లోని బైనారన్ లోయను సందర్శించడానికి వచ్చిన పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 30 మందికి పైగా పర్యాటకులు మృతి చెందడం పట్ల బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి. తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కర్నాటి విక్రమ్ రెడ్డి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఈ ఉగ్ర మూకల దాడిలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

ఈ ఉగ్రదాడిలో హిందువులని గుర్తించి మరి చంపి పైశాచిక ఆనందాన్ని ఉగ్రవాదులు పొందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి క్రూర చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అవిశ్వాసాన్ని, అసహనాన్ని వ్యాప్తి చేసే ఈ విధమైన ఉగ్రవాద దాడులను తూర్పరిచే సమయం ఆసన్నమైందని ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ. నేతృత్వంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. నాయకత్వంలో ఉగ్రవాదుల ఎరివేతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటెలిజెన్స్ విభాగాన్ని అప్రమత్తం చేసి పర్యాటక ప్రాంతాలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో అదనపు బలగాలతో నిఘా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, ఆమనగల్ మండలం బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్, ఆమనగల్ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు నాగిళ్ల సందీప్,కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్‌జిల్లాకౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్,కౌన్సిలర్స్ మాజీ ఝాన్సీ శేఖర్,కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, పద్మ ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు

## కబ్జాకు గురైన స్మశాన వాటిక దారి పై చర్యలు తీసుకోవాలి



**- స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం**

**- శ్రీకాంత్ సిలివేరు సామాజిక కార్యకర్త**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా
రిపోర్టర్ సతీష్ గౌడ్ ఏప్రిల్ 23

జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ పక్కన సర్వే నెంబర్ 793/A/2,793/B లలో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికకు ఉన్నదారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. గతంలో దీనిపై రెవెన్యూ అధికారులు అక్కడ బోర్డును ఏర్పాటు చేసి తొమ్మిది ఫీట్ల దారి స్మశాన వాటికకు ఉంచాలని చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును సైతం తొలగించి స్మశాన వాటిక దారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. దీనిపై హుజురాబాద్ ఆర్డిఓ జమ్మికుంట తాసిల్దార్ ఫిర్యాదు చేయగా బుధవారం తాసిల్దార్ స్మశాన వాటిక దారి కి సంబంధించి ఎంపీఆర్ గార్డెన్ ఓనర్ ప్రకాష్ రెడ్డిని పిలిచి ఇది స్మశాన వాటిక దారిని ఎందుకు కబ్జా చేశారు అని అడిగారు .ఈ బోర్డును ఎవరు తొలగించారని అడిగితే సమాధానం లేదు దీనిపై చర్యలు తీసుకొని స్మశానవాటికకుదారిఏర్పాటు చేయకపోయినట్లయితే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి వెనుకాడను అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు ఆర్ఐ శంకర్ సర్వేయర్ మనోజ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం

## -అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23 రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)–2025 పై బుధవారం చొప్పదండిలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు

ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.

గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు.

రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు.

ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గాదె కవిత నరేందర్ రెడ్డి







యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.23)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం పడమటిసోమారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘాల,బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,బీబీనగర్ మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,బీబీనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి,మండల నాయకులు పంజాల బాలరాజు గౌడ్,గుంటుపల్లిలక్ష్మీనారాయణ,సంకూరి గణేష్,ఎర్ర శేఖర్ రెడ్డి,పల్ల శ్రీనివాస్ రెడ్డి,పడమటి సోమారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఉస్మాన్,రహీంఖాన్ కూడా గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్,లక్ష్మీదేవి కూడా గ్రామ శాఖ అధ్యక్షులు జిల్కపల్లి బాలరాజు,రహీంఖాన్ గూడ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అల్వాల కాటమయ్య గౌడ్,నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి,బర్మావత్రమేష్,పోరుబోతులసత్యనారాయణ,సారా లింగం,గుర్రం శ్రీనివాస్ రెడ్డి,నోముల మహిపాల్ రెడ్డి,సురకంటిబసవ రెడ్డి,రమేష్ కోటయ్య,భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలబోయిన నిఖిల్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి,చింతల సుమన్ రెడ్డి,గోరుకంటివేణు,బద్దంసురేష్,మహేష్,అజయ్,తలబోయినజంగయ్య,శ్రీకాంత్తదితరులుపాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులు పై జరిగిన ఉగ్రదాడికి

## నిరసన తెలిపిన జనసేన పార్టీ నాయకులు

కూకట్పల్లి ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24

కూకట్పల్లి నియోజకవర్గంలో జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కూకట్ పల్లి నియోజకవర్గం5వఫేస్జనసేనపార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ మరియు జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి సాగర్. కూకట్పల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో 28 మంది ఉగ్రవాదుల దాడిలో మరణించడం బాధాకరమని వారందరికీ జనసేన పార్టీ తరపున నివాళులు తెలియజేస్తున్నామన్నారు. ఉగ్రవాదుల దాడులకు నిరసన తెలుపుతూ వరుసగా మూడు రోజులపాటు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని బుధవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్. భోగాది వెంకటేశ్వరరావు, ఎన్ . నాగేంద్ర ,వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్ పోలిపోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, మోహన్ , నవీన్ , క్రాంతి, శంకర్రావు, పులగం సుబ్బు , వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## పెన్షనర్స్ ధర్నాను విజయవంతం చేయండి

## టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్





జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 23):

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఈ నెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పెన్షనర్స్ సమస్యల సాధన కొరకు చేయనున్న ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకొని టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవ అధ్యక్షులు కట్టా నాగభూషణాచారి మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించి ఉద్యోగులకు పెన్షనర్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి తక్షణమే అమలు చేసి ఎరియర్స్ పూర్తి మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ప్రతి జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహిస్తూ పెన్షనర్లకు వైద్యాన్ని అందించడంతోపాటు ఈ హెచ్ ఎస్ క్రింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితి లేని నగదు రహిత వైద్య చికిత్సలు అన్ని కార్పోరేట్ మరియు ప్రైవేటు వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యం అందించాలని కోరినారు అదేవిధంగా అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్ లందరికీ ఆసరా పెన్షన్లు పౌరసరఫరా కార్డులు ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సమస్యల సాధనకై ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద టా ప్ర రాష్ట్ర శాఖ నిర్వహించనున్న పెన్షనర్ల ధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నలుమూల నుండి పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు

## నర్సింహులపేట మండలంలో కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.





జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)ఏప్రిల్ 23 నర్సింహులపేట: మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తూ,ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి,ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.23) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గుర్రాలదండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరావత్ బిక్కు నాయక్ తండ్రి పాచ్య నాయక్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,నాయకులు కోలను దేవేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గోరుగంటి బాలచందర్,గోపతండ మాజీ సర్పంచ్ భానోత్ ఉమ్లానాయక్,పెద్ద పలుగుతండా మాజీ సర్పంచ్ బర్మావత్ బుచ్చాలు నాయక్,ధరావత్ బిక్షపతి నాయక్,బర్మావత్ రమేష్ నాయక్,బానోతు బాలు నాయక్,బానోతు పాండు నాయక్,జక్కి నరసింహ,ధరావత్ రమేష్ నాయక్,సాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పోరిక బలరాం నాయక్ గారి మాతృమూర్తి మొదటి వర్ధంతి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్.



జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

మాజీ కేంద్ర మంత్రి మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారి మాతృమూర్తి మొదటి వర్ధంతి సందర్భంగా హనుమకొండ లోని ప్రాంగణంలో ఒక ఘన స్మరణ సభ నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన ఆయన, "ఒక తల్లి పాత్ర కుటుంబాన్ని ఆలోచింపజేసేలా, సంఘాన్ని ప్రభావితం చేసేలా ఉండాలి. పోరిక బలరాం నాయక్ గారి తల్లి అచ్చంగా అలాంటి మహానుభావురాలు.ఆమె జీవితం, సాధించిన సద్గుణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమైనవి,"అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మరియు స్నేహితులు హాజరయ్యారు. ముఖ్యంగా జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు, సేవా సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొనడం జరిగింది.

## గాదె కవిత నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.23)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు గాదె కవిత నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బీబీనగర్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,నాయకులు గోలి సంతోష్ రెడ్డి,గుంటిపల్లి లక్ష్మీనారాయణ,తలబోయిన నిఖిల్ యాదవ్,అల్వాల కాటమయ్య గౌడ్,గోరుకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 24,ఏప్రిల్,2025

## చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజజోత్సవ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23

ఈనెల 27న చలో వరంగల్ రజజోత్సవ సభ వాల్ పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షులు పంద్రా జైవంత్ రావు కాటం రమేష్ లు మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లోజరిగ రజజోత్సవ మహా బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేసి ప్రజలను తరలించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్. 23)జనసముద్రం న్యూస్

బీబీనగర్ పట్టణ ఎలక్ట్రిసిటీ లైన్మెన్ ర్యాకల రేవతి-బాల్ నరసింహ ల నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

ఇంటర్ ఫలితాలలో సిఓఇ అల్గునూర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 99శాతం ఉత్తీర్ణతతో ఎంపీసీలో 5గురు విద్యార్థులు 467 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 98శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వారిలో బైపీసీలో ఇద్దరు, ఎంపీసీలో ఒక్కరు 991 మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి గారిని సిబ్బంది శాలువాతో సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం వలనే మంచి ఫలితాలను సాధించామని అన్నారు. అధ్యాపక బృందంను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, లక్ష్మీకాంతయ్య, జెవిపి సుదర్శన్, లింగయ్య, మనోహర్, శ్రీనివాస్ రావ్,



లైబ్రేరియన్ సుస్మిత, కిరణ్మయి, కవిత, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, కొండాల్, ఆసియా సుల్తానా, పద్మావతి, ప్రణీతా కుమారి, సంపత్ కుమార్, సంతోష్, సతీష్, రవికుమార్, శేఖర్, అరుణ, రెండ్ల శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కేటీఆర్ కి స్వాగతం పలికిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్. 23)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ టౌన్ లో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజోత్సవ వరంగల్ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కి ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో స్వాగతం పలికిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల నవీన్ ప్రకాష్.27 తేదీన జరిగే సభకు వెళ్లేవారికి స్వాగతం పలకడానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని కేటీఆర్ కి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అను బాయ్,పన్నాల కొండల్ రెడ్డి,బొడిగె శ్రీనివాస్ గౌడ్, షకీల్,కృపా,సునీల్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్



వెల్దండ,ఏప్రిల్, 24(జనసముద్రం న్యూస్)

కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి దశ ఉద్యమకారుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పిలుపుమేరకు అదేవిధంగా మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఈనెల 27న జరిగే చలో వరంగల్ సభను విజయవంతం చేద్దామని ఈ సందర్భంగా అన్నారు భారత రాజ్యసమితి ఏర్పడిన 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ రజ తోత్సవ సభను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని అని అన్నారు గ్రామ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చి బీ ఆర్ఎస్ సభను విజయవంతం చేద్దామని అని అన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్. 23) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన బండారు వెంకటస్వామి మేనకోడళ్ళు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో పల్లా భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్,బుయ్య సంతోష్ గౌడ్,తుర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు
## కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్. 23)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్సీ నగర్ మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఫార్మసీ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు. అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ కమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ అరవింద రెడ్డి టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన ఎం.సూరజ్ గౌడ్,బి.వినయ్ కుమార్,జి.మాచ్యగిరి విద్యార్థులకు

ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నతాశిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.

ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామ్చందర్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు,ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైనకెరీర్కుఖచ్చితంగాసహాయపడతాయని అన్నారు.



డాక్టర్.చల్లా ప్రదీప్ ఫార్మ్.డి విభాగాధిపతి మాట్లాడుతూ ఉచిత స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నతా శిఖరాలను అధిరోహించిజీవితంలోస్థిరపడాలనికోరుకున్నారు.డా.దేవర రాజ్కుమార్ పరీక్ష విభాగం విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలుసాధించవచ్చన్నారు. కార్పొరేట్కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని,టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగాప్రవేశాలుకల్పిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్ నీల,షాలిని, భాంధవి,ఎన్.శ్రావ్య,విజయ్ కుమార్,విద్యార్థులు అనిష్ రెడ్డి,చంద్రకాంత్,సంతోష్,శిరీష మరియు మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆదర్శ పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23: డిండి :- నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో పీఎం శ్రీ లో భాగంగా అన్యువల్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన డాన్స్ లు చూపరులను ఆకట్టుకున్నాయి.
విద్యార్థులుఉపాధ్యాయులకుగుర్తింపుగా జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ
విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత,చదువు యొక్క ఆవశ్యకతను మంచిగా చదువుకొని ఉన్నత రంగాలలో రాణించాలని ఆయన అన్నారు ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత ఉద్యోగ స్థాయిలో డాక్టర్లుగా,లెక్చరర్లుగా ఐఐటి కాలేజీలలో ఉన్నత చదువులు చదువుకొని మంచి రంగాలలో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్‌సుందర్,ఉపాధ్యాయులుశ్రీలత,బిచ్చయ్య,రమా ,సుశీల,వెంకటేశ్వర్లు,ఎన్‌విజయ్,పిడిరవి,సోమయ్య, ఇమ్మడి చెన్నయ్య,రవి,బాలకృష్ణ విజయ్,రాజు రమేష్,శ్రీను శ్రీలత,రూంషా,జ్యోతి, పాఠశాల సిబ్బంది అనిత శంకర్,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ..

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా.బి భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు రత్నపురమ్ బలరామ్ కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా వినాయక చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా గారు పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా జీవిస్తున్న భారతదేశ ప్రజలపై కాశ్మీర్లో మరోసారి ఉగ్రవాదులు అమాయకులైనటువంటి హిందువులనే టార్గెట్ చేస్తూ పేరు అడిగిమరీ పాయింట్ బ్లాక్ రేంజ్లో కాల్చి చంపడం ఇది తీవ్రమైన రాక్షస చర్య అని ఈ సంఘటనకు కారకులు వారు ఎవరైనా సరే తీవ్ర మైన చర్యలకు గురికాక తప్పదని ' ఇప్పటివరకు ఏదో ఒక రకంగా అభివృద్ధి జరుగుతుంటే మార్పు చెందుతారులే అని ఉండగా తీవ్రవాదానికి మతం లేదు అని మాట్లాడే




సెక్యులర్ హిందువులు దేనితో పోలుస్తారు చెప్పాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ సుర్వి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ' కోళ్ల బిక్షపతి ' నీలం రమేష్ ' ఆకుతోట రామకృష్ణ పట్నం కపిల్ ' ఉడుత భాస్కర్ 'నల్ల మాస వెంకటేష్' రత్నపురం శ్రీశైలంగారు'రాళ్ల బండి కృష్ణచారి' ఎదగాని




సంతోష్' నరసింహారావు 'రాము' కొల్లోజు సతీష్' దయ్యాల కుమారస్వామి'బట్టు క్రాంతి'యంజాల మల్లికా' కోళ్ల పరమేష్'ప్రవీణ్' కానుకుంట్ల రమేష్'దాసరి స్వామి'కట్టకమోజు ఉషాకిరణ్' గీస కొండల్' కొల్లిచెలిమ మల్లికార్జున్' పెంట బోయిన నాగరాజు' రావుల సంతు'తుమ్మల నాగేష్' ఎరుపుల శివ' సన్నీ'తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ బహుమతి గెలుపొందిన డిండి క్రికెట్ క్లబ్




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23: డిండి :- నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని (డిసిసి) డిండి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రథమ బహుమతిని గెలుపొందారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం లతీఫూర్ గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో డిండి క్రికెట్ క్లబ్ టీం ఆధ్వర్యంలో ఫైనల్ మ్యాచ్ గెలిచి 25,000 రూపాయల ప్రథమ బహుమతిని పొందారు.ఈ కార్యక్రమంలో డిసిసి టీం కెప్టెన్ ఎల్లకొండ నరేష్,సభ్యులు మల్లెపాకుల జయవర్ధన్,,గడ్డమీది సాయి, ప్రశాంత్ చారి,జంతుక రేణయ్య,హుస్సేని,,రవి ప్రకాష్,గుద్దటి సాయి, సందీప్, బల్ముల ప్రేమ్ కుమార్, టోర్నమెంట్ మేనేజ్మెంట్ రజిని, ఇతర క్రికెటర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.23) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం (నెమరగోముల) మీది తండా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,పిఏసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,జమీలాపేట్ మాజీ సర్పంచ్ కొమ్మిడి సుభాష్ రెడ్డి,నెమరగోముల మాజీ ఎంపిటిసి భీమ్లా నాయక్,మాజీవార్డుసభ్యులుకొరిమీళ్ళకృష్ణారెడ్డి,నాయకులుసంకూరి కృష్ణ,చేగూరి కృష్ణ,వరిగంటి శ్యామ్ గౌడ్,గాడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సేవాదళ్ఆధ్వర్యంలో కాశ్మీర్ పర్యటకుల పై ఉగ్రవాదుల దాడిని అనుమానసం ..

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన..

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా : కాశ్మీర్‌పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం ఉగ్రదాడినిఖండించండి.కాంగ్రెస్‌సేవాదళ్ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూఈచర్యలనుఖండించాలనిఆయనపిలుపుని చ్చారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ జిల్లా సేవాదల అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షులు చప్పిడిశిరీష మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ గుర్రాల శ్రీనివాస్ ముదిరాజ్ ఎస్సీ సెల్ కన్వీనర్ దేవరకొండ మహేష్ మైనార్టీ నాయకులు ఎండి అబేద్ అలీ చందుపట్ల విశ్వేశ్వరరావు చల్ల కిషోర్ ఎండి సిరాజ్ శ్రీలత. కుమార్ చిన్నగారి బలరాం తాడూరి బాలరాజ్ చెనిగల ఉపేందర్ దర్గాయి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram